క్లుప్తంగా

కార్తిక పూజలు

ఎమ్మెల్యే డీఎన్నార్ పూజలు



కైకలూరు: కార్తికమాసం మొదటి సోమవారం శైవక్షేత్రాలు భక్తులతో కిటకిలాడాయి. కైకలూరు శ్యామలాంబ దేవస్థానంలో రామలింగేశ్వరస్వామికి ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) కుటుంబ సమేతంగా పూజలు చేశారు. ఆలయ ఈవో వీఎన్‌కే.శేఖర్, రామలింగేశ్వర, శ్యామలాంబ, మీసాల వెంకన్నస్వామి దేవస్థానాల చైర్మన్లు బూరుబోయిన మోహనరావు, గుర్రం రాంబాబు, బొప్పన శివప్రసాద్, ధర్మకర్తలు కురేళ్ళ మురళీ, మద్దూరి దుర్గాప్రసాద్, పోలవరపు శ్రీనివాసరావు, ఉప్పలూరి శర్మ, ఉప్పలూరి రాజశేఖర్, లక్ష్మీ దీపక్, ఉప్పలూరి శ్యామ్ ప్రసాద్, కటికల రఘు, నున్న రాంబాబు, పడమట నాగబాబు, కట్టా నాగరాజు, అనగాని వెంకటరావు పాల్గొన్నారు.

పాతాళ భోగేశ్వర సన్నిధిలో

కలిదిండి: కార్తిక సోమవారం సందర్భంగా తెల్లవారుజాము నుంచే భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి ఆలయాలకు తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు ఆలయాల్లో దీపాలు వెలిగించారు. దేవదాయ శాఖ శింగనపల్లి శ్రీనివాసరావు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

గుడివాడ టౌన్: కార్తిక మాసం తొలి సోమవారం శివాలయాలు భక్తులతో పోటెత్తాయి. పెద్ద సంఖ్యలో భక్తులు రావడంతో ఆలయాలు కళకళలాడాయి. వేకువ జామునే భక్తులు పెద్ద సంఖ్యలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక బంటుమిల్లి రోడ్‌లోని భీమేశ్వరస్వామి దేవస్థానం (పెద్ద శివాలయం), గౌరీశంకరపురంలోని గౌరీశంకర స్వామి దేవస్థానం (చిన్న శివాలయం), బేతవోలులోని ఆనందేశ్వర స్వామి దేవస్థానాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామి, అమ్మవార్ల దర్శనం చేసుకున్నారు.

కైకలూరు: అయోధ్యపట్నం చెరువుల వద్ద ఆక్వా రైతు కొల్లిపర శివ సుబ్రహ్మణ్యం (సుబ్బు) ఏర్పాటు చేసిన కార్తిక వనసమారాధనలో ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) సోమవారం పాల్గొన్నారు. కొల్లపాలెం పీఏసీఎస్ అధ్యక్షుడు తోకల జగన్నాథం, ఉప సర్పంచ్ పేటేటి రాజబాబు, వడుపు వెంకటేశ్వరరావు, పి.వెంకటేశ్వరరాజు, జీఎన్‌వీ రామారావు, కె.రమేష్, పీవీ. రామారావు, రామకృష్ణ, కె. శ్యాంబాబు, పేటేటి చలపతిరావు పాల్గొన్నారు.

రాష్ట్ర త్రోబాల్ పోటీలకు ఎంపిక



దోసపాడు(పెదపారుపూడి): రాష్ట్ర స్థాయి త్రోబాల్ పోటీలకు మండలంలోని దోసపాడు హైస్కూల్‌లో పదవ తరగతి విద్యార్థిని కె.గోకుల నందిని ఎంపికైనట్లు హెచ్‌ఎం.సీహెచ్ రమణారావు సోమవారం తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సంస్థ ఉమ్మడి కృష్ణా జిల్లాకు విజయవాడలోని ఇందిరా గాంధీ స్టేడియంలో అండర్ -17 బాలికల విభాగంలో జరిగిన సెలక్షన్‌లో గోకుల నందిని ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఎంపిక పట్ల హెచ్‌ఎం రమణారావు, ఉపాధ్యాయులు విద్యార్థిని నందిని, వ్యాయామ ఉపాధ్యాయని డి.మేరీ సుమతిని అభినందనలు తెలియజేశారు.

స్వీపర్ ఖాతాలో నిధులు జమచేసి..

పామర్రు: మండలంలోని జమీగొల్వేపల్లి గ్రామ పంచాయతీ నగదు నా ఖాతాలో జమచేసి తీసుకోవడంలో మతలబుపై విచారణ జరపాలని సోమవారం స్పందనలో జిల్లా కలెక్టర్‌కు గ్రామ పంచాయతీ స్వీపర్ చౌటపల్లి వెంకటరత్నం ఫిర్యాదు చేశారు. నాకు యూనియన్ బ్యాంక్‌లో ఖాతా ఉందని, దానిలో ఆంధ్రప్రదేశ్ ట్రెజరీ ఈ పేమెంట్ 7380 ద్వారా నగదు జమ అవుతోందన్నారు. జీతం ఇచ్చినట్లు అని చెప్పి ఖాళీ విత్‌డ్రాయల్ ఫారంలో సంతకాలు చేయించుకుని నగదును బిల్‌కలెక్టర్ డ్రా చేస్తున్నారని అన్నారు. ఇప్పటికి సుమారు రూ.2.46 లక్షలను విత్ డ్రా చేశారని, వివరాలను బ్యాంక్ ఖాతా జిరాక్సులను అర్జీలో సమర్పించారు. ఈ విషయమై గతంలో పెట్టిన ఫిర్యాదుకు స్పందనగా ఈవోపీఆర్డీ పరిశీలనకు వచ్చిన సమయంలో నువ్వు కూడా తీసుకోపోయావాని అని అన్నారని అర్జీలో తెలిపాడు. ఎక్కువ మాట్లాడితే ఉద్యోగం తీసేస్తానంటున్నారని బెదిరిస్తున్నారని వాపోయాడు.

ఈవో వివరణ..

ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి ఆర్.సుబ్రమణ్యేశ్వరావును వివరణ కోరగా పంచాయతీకి సంబంధించిన సీఎఫ్‌ఎంఎస్ ఖాతా స్వీపర్‌కు ఉండటం వలన పంచాయతీలో ఎలక్ట్రీషియన్, ట్యాంక్ వాచ్‌మెన్, స్వీపర్, పారిశుద్ధ్య కార్మికుల జీతాలు ఆ అకౌంట్‌లో జమ అవుతున్నాయని, వాటిని తీసి జీతాలు ఇస్తున్నామని వివరణ ఇచ్చారు.

అయ్యప్పల సందడి

పామర్రు: మండలంలోని జమీదగ్గుమిల్లి గ్రామంలోని సీతారామాంజనేయస్వామి ఆలయంలో 41 రోజుల దీక్ష పూర్తి చేసుకున్న అయ్యప్ప స్వాములు ఇరుముడి కార్యక్రమం సోమవారం నిర్వహించారు. శీతాల రామకృష్ణ గురుస్వామి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. అయ్యప్పల కుటుంబ సభ్యులతో ఆలయం కిటకిటలాడింది. రావూరి అచ్యుతరావు, తాడిశెట్టి నాగరాజు, కటకం మురళీ కృష్ణ,తోట నరేంద్రం, సుంకర అనిల్ తదితర స్వాములు ఇరుముడులతో శబరిమలై పయన మయ్యారు. రాపర్ల గ్రామంలోని గణ్యశ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో 29 మంది అయ్యప్పలకు ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. కాకర్ల బలరామమూర్తి, ఎస్. శ్రీనివాసరావు, కాకర్ల వెంకటేశ్వరరావు, బొమ్మారెడ్డి అప్పిరెడ్డి, కె.శ్రీనివాసరావు, మట్టా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ సారథిని మళ్లీ ఆశీర్వదించండి



కైకలూరు-3లో ఎమ్మెల్యే డీఎన్నార్, ఎమ్మెల్సీ జయమంగళ



బ్రోచర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్, పక్కన ప్రజాప్రతినిధులు

- ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు
- వెంట్రప్రగడలో 'వై ఏపీ నీడ్స్ జగన్'

వెంట్రప్రగడ(పెదపారుపూడి): అన్ని వర్గాల్లో పేద ప్రజలకు మేలు చేకూరాలంటే జగన్‌మోహన్‌రెడ్డికి మరోసారి అధికారం ఇచ్చి ఆశీర్వదించాల్సి బాధ్యత మనందరిపైన ఉందని ఎమ్మెల్యే కై లే అనిల్‌కుమార్ అన్నారు. మండలంలోని వెంట్రప్రగడ సచివాలయం-1 వద్ద సోమవారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామిల్లో 95 శాతంపైగా నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. వైఎస్సార్ సీపీ జెండాను పార్టీ నాయకులతో కలిసి ఎగురవేశారు. ఎంపీపీ గోగం సురేష్, ఎంపీటీసీ జాజు శ్రీనివాసరావు, పామర్రు మార్కెట్ యార్డు డైరక్టర్ చీకుర్తి వరప్రసాద్, తహసీల్దార్ వి.నాగభూషణం, ఎంపీడీవో టీ సీతామహాలక్ష్మి, ఈవోపీఆర్డీ వి.శ్రీనివాసరావు, సర్పంచ్ అప్పికట్ల అశాజ్యోతి, కార్యదర్శి సునీత, సచివాలయాల మండల కన్వీనర్ జాజుల చిన్నారి, మండల పార్టీ కన్వీనర్ గోళ్ళ సోమేశ్వరరావు, గ్రామ పార్టీ కన్వీనర్ మండవ జానకీరామయ్య (మున్నా) పాల్గొన్నారు.

పామర్రు: ఆదర్శపాలన అందిస్తున్న సీఎం జగన్ మోహన్‌రెడ్డికి అధికారం ఇవ్వాలని పామర్రు ఎమ్మెల్యే కై లే అనిల్‌కుమార్ అన్నారు. పామర్రు గ్రామంలోని సచివాలయం-5 పరిధిలో 'ఏపీకి జగనే ఎందుకు కావాలి' కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఊరులో ఒక పంచాయతీ భవనం మాత్రమే ఉండేదని, సీఎం జగన్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సచివాలయాలు, విలేజ్ క్లినిక్, ఆర్బీకేలు, కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా ఇంగ్లిషుమీడియం చదువులు చెప్పే ప్రభుత్వ పాఠశాలలు ఏర్పడుతున్నాయని అన్నారు. సీఎం జగన్‌ను మరలా ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనుల బోర్డును ఆవిష్కరించారు. పార్టీ జెండాను ఎగురవేశారు. ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్, వైస్ ఎంపీపీలు ఆరేపల్లి శ్రీనివాసరావు, ఆరుమళ్ల రమాదేవి, ఉప సర్పంచ్ డి.బాల వెంకటేశ్వర రెడ్డి, ఎంపీటీసీ వెంకటేశ్వరమ్మ, మండల ఆర్బీకే అధ్యక్షులు ఆరుమళ్ల శ్రీనాధ్‌రెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కై కలూరు: అభివృద్ధి సూచికలలో ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో నిలుస్తోందని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్), ఎమ్మెల్సీ జయంగళ వెంకటరమణ అన్నారు. కై కలూరు-3 సచివాలయం వద్ద సోమవారం నిర్వహించిన 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి' కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. పథకాల బోర్డులు, పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇక్కడ సచివాలయం పరిధిలో ప్రత్యేక్షంగా, పరోక్షంగా రూ.27కోట్ల అభివృద్ధి పనులు, పథకాల ద్వారా లబ్ధి చేకూరిందన్నారు. ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ మాట్లాడుతూ ఏపీలో ప్రవేశ పెట్టిన పథకాలను ఆదర్శంగా తీసుకుని ఇతర రాష్ట్రాల్లోనూ అమలు చేస్తున్నారన్నారు. ఎంపీపీ అడవి కృష్ణ, సర్పంచ్ దానం మేరీ నవరత్నకుమారి, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు భట్రాజు శివాజీ, వైస్ ఎంపీపీ మహమ్మద్ జహీర్, ఎంపీటీసీలు మంగినేని రామకృష్ణ, బోడిచర్ల స్వాతి, ఎంపీడీవో ఎస్.ఉమా మహేశ్వరరావు, వలంటీర్లు పాల్గొన్నారు.

గుడ్లవల్లేరు: పేద కుటుంబాలకు సంక్షేమాన్ని అందించేందుకు జగనన్న ప్రభుత్వం అండగా ఉందని ఎన్టీఆర్ స్టేడియం వైస్ చైర్మన్ పాలేటి చంటి అన్నారు. పల్లెకు పోదాం కింద గుడ్లవల్లేరులో అవగాహనా సదస్సును నిర్వహించారు. కేడీసీసీ జిల్లా డైరెక్టర్ పడమటి సుజాత, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ శాయన రవి, ఎంపీడీఓ డి.శ్రీనివాస్, తహసీల్దార్ అబ్దుల్ రెహ్మాన్ మస్తానా, ఎంపీపీ కొడాలి సురేష్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు శాయన రవి, ఈఓపీఆర్డీ వి.దిలీప్‌కుమార్, ఎంపీటీసీ పెనుమాల పూర్ణ కవిత, సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

పమిడిముక్కల: మండలంలోని ఐనపూరు గ్రామంలో సోమవారం 'ఏపీకి జగనే ఎందుకు కావాలి' కార్యక్రమం నిర్వహించారు. సంక్షేమ పథకాల బోర్డును, పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఇంటింటికీ వెళ్లి బుక్‌లెట్‌లు అందజేశారు. సర్పంచ్ కొండా విజయలక్ష్మి, ఎంపీటీసీ వీర్ల ఆదిశేషు, మండల పార్టీ అధ్యక్షుడు యలమంచిలి గణేష్, వైస్ ఎంపీపీలు గంజాల సీతారామయ్య, కొడమంచిలి మహేష్, పీఏసీఎస్ అధ్యక్షుడు లేళ్ల అప్పిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తోట్లవల్లూరు: మండలంలోని పెనమకూరులో పల్లెకు పోదాం, 'ఏపీకి జగనన్న ఎందుకు కావాలి' కార్యక్రమాలు సోమవారం జరిగాయి. తొలుత గ్రామ సచివాలయం వద్ద ఎంపీపీ రాజామణి, జెడ్పీటీసీ జొన్నల రామ్మోహన్‌రెడ్డి, సర్పంచ్ నందేటి గంగాభవాని సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. స్థానిక సెంటర్‌లో పార్టీ జెండాను ఎగురవేశారు.మండల పార్టీ అధ్యక్షుడు కళ్లం వెంకటేశ్వరరెడ్డి, పంచాయతీరాజ్ విభాగం జిల్లా కన్వీనర్ మోర్ల రామచంద్రరావు, వైస్ ఎంపీపీ కళ్లం శివారెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ నడకుదురు రా జేంద్ర, ఎంపీటీసీ మరీదు మధు బాబు, పీఏసీఎస్ అధ్యక్షుడు బోలెం శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

కలిదిండి: కాళ్లపాలెంలో సోమవారం 'ఏపీకి జగనే ఎందుకు కావాలి' కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, పార్టీ జెండాను ఆవిష్కరించారు. సంక్షేమ బోర్డును ప్రారంభించారు. ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఏఎంసీ ఉపాధ్యక్షుడు పాము రవి కుమార్, ఎంపీటీసీ పేటేటి రామకష్ణ, ఉప సర్పంచ్ రాజు, సర్పంచులు గొర్ల వరలక్ష్మి, మహాదేవ విజయ్ బాబు, బోర్ర ఏసుబాబు, తోకల జగన్, తోకల సింగరయ్య, మసీముక్కల వెంకటేశ్వరరావు, ముద్దం గాంధీ, కొల్లాటి నాగరాజు పాల్గొన్నారు. ముదినేపల్లి రూరల్: ప్రభుత్వ సంక్షేమ పథకాలను పార్టీలకతీతంగా సమర్ధవంతంగా అమలుచేస్తున్న ముఖ్యమంత్రి జగనన్నను ప్రజలంతా ఆశీర్వదించాలని ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ అన్నారు. మండలంలోని కోడూరులో రాష్ట్రానికి జగనన్నే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. గ్రామంలో వైఎస్సార్ సీపీ జెండా దిమ్మె వద్ద పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి సచివాలయం వద్ద నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు మోట్రు ఏసుబాబు, నాయకులు శీలం రామకృష్ణ, కోమటి విష్ణువర్ధన్, ఎస్వీఆర్ నాని, బాబి, బండి చిన్నబాబు, ఉచ్చుల బుజ్జి, పేర్ని పృద్వీ పాల్గొన్నారు.

గుడివాడరూరల్: మండల పరిధిలోని కల్వపూడి అగ్రహారం సచివాలయం వద్ద 'ఏపీకి జగనన్నే ఎందుకు కావాలి' అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు దుక్కిపాటి శశి భూషణ్, ఎంపీపీ గద్దే పుష్పరాణి మాట్లాడుతూ కల్వపూడి అగ్రహారం సచివాలయం పరిధిలోని ఇప్పటి వరకు 3032 మందికి రూ.9,22,38,011 కోట్లు ప్రత్యక్ష ప్రయోజన బదిలీ (డీబీటీ) కింద లబ్ధిపొందారని, మరో 906 మందికి రూ. 2,95,86,230 కోట్లు పరోక్ష ప్రయోజనాలు (నాన్ డీబీటీ) లబ్ధిపొందారని, మొత్తం రూ. 12,18,24,240 కోట్లు ప్రభుత్వం కేటాయించిందని స్పష్టం చేశారు. బోర్డులను ఆవిష్కరించారు. జెడ్పీటీసీ సభ్యుడు గోళ్ల రామకృష్ణ, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్, వైస్ ఎంపీపీ భట్టు నాగమల్లేశ్వరి, మండల వ్యవసాయసలహా కమిటీ చైర్మన్ మేకల సత్యనారాయణ, కల్వపూడి, పర్నాస గ్రామాల సర్పంచ్‌లు పోటూరి వెంకటేశ్వరమ్మ, గొర్ల రాజేష్, సొసైటీ అధ్యక్షుడు ఏలేటి ఆంజనేయులు(ఆగస్టీన్), మండల సచివాలయాల కన్వీనర్ కారే జోసఫ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అట్లూరి వెంకటేశ్వరరావు, ఈవోపీఆర్డీ దేవరపల్లి వెంకటేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు గద్దే వెంకటరామాంజనేయులు(రాము), పోటూరి శ్రీమన్నారాయణ, కండవల్లి రవికుమార్, వైఎస్సార్ సీపీ నా యకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్‌కు గ్రంథాలయాలు దోహదం



కైకలూరులో విజేతలకు ప్రశంసా పత్రాలు అందిస్తున్న ఎమ్మెల్సీ జయమంగళ



కైకలూరులో ముగింపు వేడుకల్లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డీఎన్నార్

గుడివాడరూరల్: విద్యార్థుల భవిష్యత్‌కు గ్రంథాలయాలు దోహదపడతాయని టూటౌన్ సీఐ బి.తులసీధర్ పేర్కొన్నారు. స్థానిక షాగులాబ్‌చంద్ ప్రథమశ్రేణి గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం సోమవారం నిర్వహించారు. సీఐ ముఖ్యఅతిథిగా వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందచేశారు. ఈ బహుమతులను ప్రముఖ న్యాయవాది సూరపనేని వెంకట పాండురంగారావు జ్ఞాపకార్థం ఆయన తనయుడు తేజోకృష్ణ వితరణగా అందజేశారు. గ్రంథాలయ అధికారి బీరం వెంకటరమణ, డీఆర్‌బీప్రసాద్, అవిర్నేని వెంకటేశ్వరరావు, గ్రంథాలయ సిబ్బంది టి.ప్రవల్లిక, ఆశాజ్యోతి, సునీత పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు..

గుడివాడ మండలంలోని మోటూరు, చౌటపల్లి గ్రంథాలయాల్లో గ్రంథాలయ అధికారి గొట్టిపాటి గోపాలకృష్ణ ఆధ్వర్యంలో వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలను నిర్వహించారు. మోటూరు గ్రంథాలయంలో పీఏసీఎస్ అధ్యక్షుడు ఇమ్మడి అశోక్‌కుమార్, ఉప సర్పంచ్ ఐవి నరసింహారావుల బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

తోట్లవల్లూరు: గ్రంథాలయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తోట్లవల్లూరు సర్పంచ్ పెనుమత్స రాధిక సూచించారు. స్థానిక బ్రాంచి గ్రంథాలయ వారోత్సవాలు సోమవారంతో ఘనంగా ముగి శాయి. వారోత్సవాలను పురస్కరించుకుని నిర్వహించిన ఆటల పోటీల్లో విజేతలకు సర్పంచ్ రాధిక బహుమతులను, ప్రశంసాపత్రాలను అందజేశారు. పంచా యతీ కార్యదర్శి పుష్పనాథం, ఉపాధ్యాయుడు శ్రీనివా స్, గ్రంథాలయాధికారి డి.బాబూరావు పాల్గొన్నారు.

జమీగొల్వేపల్లి (పామర్రు): మండలంలోని జమీగొల్వేపల్లి గ్రామంలోని గ్రంథాలయంలో వారోత్సవాల ముగింపు సందర్భంగా బహుమతులను ప్రదానం చేశారు. స్థానిక హైస్కూల్ హెచ్‌ఎం తాటిపర్తి ఉషారాణి మాట్లాడారు. వారం రోజులుగా నిర్వహించిన పలు ఆటలపోటీల్లో విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. మానవతీ స్వచ్ఛందసేవా సంస్థ మాజీ అధ్యక్షుడు ఐబీఎస్ మనోహర్ గ్రంథాలయానికి కంప్యూటర్‌ను బహూకరించారు. మహిళా మండలి అధ్యక్షురాలు గుమ్మడి ఉషా దేవి, యోగా గురువు పొట్లూరి ధర్మారావు, ఉపాధ్యాయులు ఎం.సీతారామయ్య, గాయత్రి, గ్రంథాలయ అధికారి వి.నాగ సురేష్, పి ఉమా మహేశ్వరి, పి.కోటేశ్వరి, పి.పద్మజ, విద్యార్థులు పాఠకులు పాల్గొన్నారు. పామర్రులో గ్రంథాలయంలో వారోత్సవాల ముగింపు సభను నిర్వహించారు. పశువైద్యులు వై.రామాంజనేయులు, హెచ్‌ఎం ఎస్.రాజ్‌కుమార్, హైస్కూల్ తెలుగు ఉపాధ్యాయుని సీహెచ్ నాగ సుబ్బమ్మ, అనూరాధలు విజేతలకు బహుమతులు అందజేశారు. గ్రంథాలయ అధికారిణి జీ ఝాన్సీరాణి పాల్గొన్నారు.

గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరు, అంగలూరు, కౌతవరం, డోకిపర్రు గ్రంథాలయాల్లో వారోత్సవాలు సోమవారంతో ముగిశాయి. వివిధ పోటీల్లో విజేతలకు అతిథుల చేతుల మీదుగా ప్రోత్సాహక బహుమతులను అందించారు. గ్రంథాలయాధికారులు పీఏసీఎస్ అధ్యక్షుడు వడ్లమూడి చిన్ని, టి.వాణి, పి.వి.వి.పద్మజ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గుడివాడ టౌన్: జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సోమవారం ముగిశాయి. పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. స్థానిక షా గులాబ్‌చంద్ ప్రథమశ్రేణి గ్రంథాలయంలో టూటౌన్ సీఐ తులసీధర్ ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. గ్రంథాలయ అధికారి బీరం వెంకటరమణ, ఉద్యోగులు పాల్గొన్నారు. స్థానిక రాజేంద్రనగర్ లోని శాఖా గ్రంథాలయంలో రూరల్ ఎంపీపీ గద్దె పుష్పరాణి విజేతలకు బహుమతులు అందజేశారు. జెడ్పీటీసీ జి.రామకృష్ణ, గ్రంథాలయ ఇన్‌చార్జ్ పి.శాంతి పాల్గొన్నారు. నందివాడ మండలం తమిరిశ శాఖా గ్రంథాలయంలో చిత్రలేఖన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఇన్‌చార్జ్ గ్రంథాలయ అధికారి యూ.శివకుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. నందివాడ శాఖా గ్రంథాలయంలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఇన్‌చార్జ్ గ్రంథాలయ అధికారి లంకపల్లి జయరాజు పాల్గొన్నారు.

పెదపారుపూడి: మండలంలోని పెదపారుపూడి, యలమర్రు, వెంట్రప్రగడలో గ్రంథాలయాల్లో వారోత్సవాల ముగింపు పురస్కరించుని బహుమతులు ప్రదానం చేశారు. పెదపారుపూడిలో గ్రంథాలయంలో ఎంపీడీవో టీ సీతామహాలక్ష్మి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. వైస్ ఎంపీపీ పానుగుమాటి రజిని, సర్పంచ్ చప్పిడి సమీర, యలమర్రు గ్రంథాలయంలో విద్యార్థులకు సర్పంచ్ కొల్లూరి అనూష బహుమతులు అందజేశారు. గ్రంథాయాధికారి రవి చంద్ర తదితరులు పాల్గొన్నారు. వెంట్రప్రగడ గ్రంథాలయంలో విద్యార్థులకు సర్పంచ్ అప్పికట్ల ఆశాజ్యోతి , ఎంపీటీసీ జాజుల శ్రీనివాసరావు, మార్కెట్ యార్డు డైరక్టర్ చీకుర్తి వరప్రసాద్, బహుమతులు అందజేశారు.గ్రంథాలయాధికారి రహీం పాల్గొన్నారు.

గుట్కా నిషేధంపై అవగాహన

పమిడిముక్కల: తాడంకి జెడ్పీ హెచ్ ఎస్ విద్యార్థులు సోమవారం పొగాకు, గుట్కా నిషేధంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. యేనుగ మస్తాన్ రావు, హెచ్ఎం ప్రసాద్ పాల్గొన్నారు.

సీడీపీవో ఆకస్మిక తనిఖీ

మండవల్లి: మండవల్లి 3,4,5 అంగన్‌వాడీ కేంద్రాలు, పెరికెగూడెం 1,2 కేంద్రాలు, లింగాల 1,2 కేంద్రాలను సీడీపీఓ ఆనంద్ సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. మెనూ ప్రకారం వంట చేయడం, రిజిస్టర్లు నిర్వహణ, టైంటేబుల్ అమలును పరిశీలించారు. లోటుపాట్లును అంగన్‌వాడీ కార్యకర్తలకు వివరించారు. విధి నిర్వహణలో బాధ్యతా రాహిత్యంగా ఉంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పెదపారుపూడి సర్పంచ్‌కు డీపీవో నోటీసు

చిలకలపూడి(మచిలీపట్నం): పెదపారుపూడి గ్రామంలో రక్షిత మంచినీటి చెరువులో దేవాలయ నిర్మాణానికి సంబంధించి పెదపారుపూడి సర్పంచ్ చప్పిడి సమీర, పాలకవర్గానికి జిల్లా పంచాయతీ అధికారి నాగేశ్వరనాయక్ నోటీసు ఇచ్చారు. నోటీసులో గ్రామంలోని ఆర్.ఎస్. నెంబరు 366 లో సుమారు 10.70 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న పంచాయతీ చెరువులో సుమారు 25 సెంట్లు విస్తీర్ణం కలిగిన చిన్న చెరువులో ఎటువంటి అనుమతులు పొందకుండా సుప్రీంకోర్టు ఆదేశాలకు విరుద్ధంగా గంగాపార్వతీదేవి సమేత జ్ఞాన మహేశ్వరస్వామి దేవాలయం నిర్మాణాన్ని వెంటనే నిలుపు చేయాలని నోటీసు జారీ చేశారు.

అనుమతి కోరుతూ వినతి

పెదపారుపూడి గ్రామంలో దేవాలయం నిర్మాణం చేసేందుకు అనుమతి ఇవ్వాలని సోమవారం స్పందన కార్యక్రమంలో సర్పంచ్ చప్పిడి సమీర, గ్రామానికి చెందిన గారపాటి వీరనాగబాబు, వెనిగండ్ల వెంకట్రావు తదితరులు కలెక్టర్‌కు అర్జీ ఇచ్చారు. దీనిపై కలెక్టర్ రాజాబాబు స్పందిస్తూ చెరువు ప్రదేశంలో ఆలయ నిర్మాణం చేయకూడదని, ఆలయం నిర్మాణానికి అనుమతులు తప్పనిసరిగా అని ఈ విషయాన్ని పరిశీలిస్తానని వారికి తెలిపారు.

సీడీసీ చైర్మన్‌కు సత్కారం



సీడీసీ చైర్మన్ రామచంద్రరావును సత్కరిస్తున్న పూర్ణిమ, శ్రీనివాసగౌడ్ గ్రామస్తులు

పమిడిముక్కల: సీడీసీ చైర్మన్‌గా నియమితులైన రాజులపాటి రామచంద్రరావుకు సోమవారం స్వగ్రామమైన గురజాడలో ఆత్మీయ సన్మానం చేశారు. ఈ సందర్భంగా రాజులపాటి మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో సీడీసీ చైర్మన్ పదవి దక్కిందని, రైతాంగానికి తన వంతు సేవలందిస్తానని తెలిపారు. గురజాడ గ్రామాభివృద్ధికి నిరంతరం పాటుపడుతున్న మాజీ సర్పంచ్‌లు గురజాడ వెంకటేశ్వరరావు, జంపాన శ్రీనివాసగౌడ్‌లను ఘనంగా సత్కరించారు. వైఎస్సార్‌సీపీ వైద్య విభాగం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ జంపాన పూర్ణిమ, ఉయ్యూరు కౌన్సిలర్ రాజులపాటి నాగేంద్ర, ఉత్తమ కార్యదర్శి రమణ, ఉత్తమ ఉపాధ్యాయులు చంద్రశేఖర శర్మలను జెడ్పీటీసీ యేనుగ వెంకట రమణకుమారి, యేనుగ మస్తానావులు సత్కరించారు.

ధాన్యం కొనుగోళ్లపై అవగాహన

గుడ్లవల్లేరు: ధాన్యం కొనుగోళ్లలో రైతులకు భరోసా కల్పించాలని అధికారులను తహసీల్దార్ అబ్దుల్ రెహ్మాన్ మస్తానా ఆదేశించారు. సోమవారం కార్యాలయంలో సచివాలయ, వ్యవసాయాధికారులకు ఆయన అవగాహన సదస్సును చేపట్టారు. ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు రైతుల నుంచి సేకరించాలని కోరారు. ధాన్యం కొనుగోలు చేసేందుకు ఖాళీ గోనె సంచులను అందించాలన్నారు. ఏఓ సునీల్, వ్యవసాయాధికారులు పాల్గొన్నారు. కౌతవరం పీఏసీఎస్‌లో ఆ సంఘాధ్యక్షుడు వడ్లమూడి చిన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.

పేదల జీవితాల్లో సంతోష కాంతులు

- ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్
- కోసూరులో గడప గడపకు మన ప్రభుత్వం



పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్

కోసూరు(మొవ్వ): సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు పేదల జీవితాల్లో సంతోష కాంతులు నింపుతున్నాయని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ పేర్కొన్నారు. మండలంలోని కోసూరు గ్రామంలో సోమవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రజలు అడుగడుగునా హారతులతో స్వాగతం పలుకుతూ బ్రహ్మరథం పట్టారు. ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ అధికారులు, ప్రజాప్రతినిధులు, వలంటీర్లతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. ఆయా కుటుంబాలకు ఏ మేరకు లబ్ధి చేకూరిందో తెలియజేసే బ్రోచర్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కై లే అనిల్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని అమలు చేశామన్నారు. గత టీడీపీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఏవిధంగా గాలికి వదిలేసి ప్రజలను మోసం చేసిందో ప్రజలకు వివరించారు. రాష్ట్ర పరిపాలనాలో గత ప్రభుత్వానికి.. నేటి వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి మధ్య తేడాను ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. గ్రామంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే దృష్టికి విద్యుత్ స్తంభాలు కావాలని, అంతర్గత రహదారులు, డ్రైనేజీ సౌకర్యం కల్పించాలని ప్రజలు తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ కొండేటి ఇందిర, జెడ్పీటీసీ రాజులపాటి పార్వతి, సర్పంచ్ పెనుమూడి రమేష్, ఎంపీటీసీ డొక్కు భూలక్ష్మి, పార్టీ మండలాధ్యక్షులు రాజులపాటి రాఘవరావు, సచివాలయ మండల కన్వీనర్ సమ్మెట ఆంజనేయులు, తహసీల్దార్ సీహెచ్ వీరాంజనేయ ప్రసాద్, ఎంపీడీవో జీ సుదాప్రవీణ్, వ్యవసాయ సలహా మండలి జిల్లా సభ్యులు గోగినేని పెరుమాళ్ళు, వైస్ సర్పంచ్ దళపతి రావు శివరామకృష్ణం రాజు, గ్రామ కన్వీనర్ తూముఖూరి సత్యనారాయణ, పీఏసీఎస్ అధ్యక్షురాలు జొన్నలగడ్డ వీర కుమారి, నాయకులు డొక్కు కృష్ణ, కుక్కల హరీష్, జొన్నలగడ్డ రమేష్, దిమ్మెట మురళి, జే మునీంద్ర, పార్టీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వైఎస్సార్ ఆటో యూనియన్ ప్రారంభం



కైకలూరులో ఆటో నడుపుతున్న ఎమ్మెల్యే డీఎన్నార్

కై కలూరు: ఆటో వర్కర్లు అందరూ ఐకమత్యంతో వ్యవహరించాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద నూతన వైఎస్సార్ ఆటో యూనియన్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల కోరిక మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇంటి స్థలం కేటాయిస్తామని ప్రకటించారు. ఎంపీపీ అడవి కృష్ణ, సర్పంచ్ దానం మేరీ నవరత్నకుమారి, పార్టీ నాయకులు అబ్దుల్ హమీద్, దండే రవిప్రకాష్, మూడేడ్ల గౌరి నాయుడు, యూనియన్ గౌరవాధ్యక్షుడిగా జనగం గోపి, అధ్యక్షుడిగా కడలి అంజి, ఉపాధ్యక్షుడిగా సింహాచలం, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

క్రీడల్లో రాణించడం అభినందనీయం

జిల్లా ఎస్పీ జాషువా



విజేతలైన విద్యార్థులతో జిల్లా ఎస్పీ జాషువా

గుడ్లవల్లేరు: సాంకేతిక విద్యతో పాటు ఇంజినీరింగ్ విద్యార్థుల్లో క్రీడల్లో కూడా రాణించడం గుర్తించదగిన పరిణామమని జిల్లా ఎస్పీ జాషువా అన్నారు. సోమవారం శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కాలేజీ రజతోత్సవం పురస్కరించుకుని నిర్వహించిన జాతీయ స్థాయి క్రీడా పోటీల ముగింపు సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయనతో పాటు ట్రాక్ అండ్ ఫీల్డ్ అథ్లెట్, 100 మీటర్ల హర్డిల్స్‌లో ప్రత్యేకత సాధించిన జ్యోతి ఎర్రాజీ చేతుల మీదుగా విజేతలకు బహుమతుల ప్రదానం చేశారు. ఇలాంటి జాతీయ క్రీడలను నిర్వహించటం వలన విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీయవచ్చని ఎస్పీ చెప్పారు. వివిధ పోటీల్లో విన్నర్స్, రన్నర్స్‌ను ప్రకటించారు. కాలేజీ చైర్మన్ డాక్టర్ వల్లూరుపల్లి నాగేశ్వరరావు, కార్యదర్శి వల్లూరుపల్లి సత్యనారాయణ, సహ కార్యదర్శి వల్లూరుపల్లి రామకృష్ణ, సలహాదారు డాక్టర్ పి.రవీంద్రబాబు, మెంటార్ డాక్టర్ బి.కరుణకుమార్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.కోదండ రామారావు, పీడీ మత్తి శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక భావం అందరికీ ఉండాలి

పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్



సమారాధన కార్యక్రమంలో ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్

పామర్రు: ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో అందరూ పాల్గొనాలని అప్పుడే సమాజం శాంతి యుతంగా మారుతుందని పామర్రు శాసన సభ్యులు కైలే అనిల్‌కుమార్ అన్నారు. స్థానిక బొమ్మారెడ్డి నారాయణ రెడ్డి నివాస గృహం వద్ద జరిగిన రాముల వారి సమారాధన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. తొలుత ప్రత్యేక పూజలను చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సామూహికంగా జరిగే సమారాధనల వలన ప్రజలలో సోదర భావం పెంపొందుతుందని అన్నారు. అందరూ ఐక్యమత్యంగా ఉండేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహద పడతాయని తెలిపారు. వేణుగోపాల బృందావన భజన సమాజం గురువు కొల్లి సత్యనారాయణరెడ్డిని శాలువాలతో సన్మానించారు. ఎమ్మెల్యేను బొమ్మారెడ్డి నారాయణరెడ్డి ఘనంగా సత్కరించారు. సహపంక్తి భోజనాలను చేశారు. పార్టీ నాయకులు బొమ్మారెడ్డి అప్పిరెడ్డి, ఆరుమళ్ల శ్రీనాధ్‌రెడ్డి, దేవిరెడ్డి బాల వెంకటేశ్వరరెడ్డి, బుల్లిరెడ్డి, మనోహర్ రెడ్డి, వేమనరెడ్డి తదితరులు పాల్గొన్నారు.